ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 17 జూన్, 2024 | పేజీలు : 4

## నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతల స్వీకరణ



ప్రజాపక్షం/నల్లగొండ : నల్లగొండ జిల్లా నూతన కలెక్టర్ గా సి.నారాయణరెడ్డి ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. శని వారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పలువురు జిల్లా కలెక్టర్లను బదిలీ చేయగా నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న దాసరి హరిచందన బదిలీ అయ్యారు.ఆమె స్థానంలో నూతన జిల్లా కలె క్టర్ గా సి. నారాయణరెడ్డి నియమితులైన విష యం తెలిసిందే. వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా పని చేస్తున్న ఆయన ఆదివారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్‌గా పదవి బాధ్యతలను చేపట్టారు. ముందుగా నల్ల గొండ జిల్లాకు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి స్థానిక అధికారులు పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

## వైభవంగా రేణుక ఎల్లమ్మ

# కల్యాణ మహోత్సవం





* అమ్మవారి కల్యాణానికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కోమటిరెడ్డి

ప్రజాపక్షం/నల్లగొండ(కనగల్)

రాష్ట్ర ప్రజలు, నల్లగొండ జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండేలా నల్లగొండ జిల్లా ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీర్వదించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకాంక్షించారు. ఆది వారం నల్లగొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవానికి ఆయన సతీమణి సబితతో కలిసి శ్రీ జమదగ్ని సమేత రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రలు సమర్పిం చారు. అంతేకాక ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు మంత్రి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు కనగల్ మండలం దరవేశి పురం రేణుక ఎల్లమ్మ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా ఈరోజు కళ్యాణం నిర్వహించగా మంత్రి దంపతులు హాజరై కల్యాణం జరిపించారు.

మెయిన్‌లో..

## దాతలు ముందుకు రావడం అభినందనీయం



**ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి**

ప్రజాపక్షం/తిరుమలగిరి: ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డిలు అన్నారు. ఆదివారం పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సంకేపల్లి ఈషారెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దాతలు చేయూతనందించాలని కోరారు. అనంతరం నాగారం మండల కేంద్రానికి చెందిన దప్పు సుధాకర్ ఇటీవల మరణించడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు రూ. 50వేల ఆర్థికసాయం అందజేశారు. ఆ తరువాతా శాలిగౌరారం మండల కేంద్రంలోని చెరువు నుండి రైతుల పంట పొలాలకు సాగునీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ డైరెక్టర్ సంకేపల్లి సుధీర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయరాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, పిఎసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, సుంకరి జనార్ధన్, లక్ష్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, బాణోతు కిష్టు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిధమ్‌లో టూరిజం కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/నల్లగొండ : నేషనల్ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ ( నిధమ్) గచ్చి బౌలి, హైదరాబాద్ లో టూరిజం కోర్సులు చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. తెలంగాణా ప్రభుత్వ ఆమోదిత కళాశాల నిదిమ్ లో ఇంటర్ ,డిగ్రీలో బీఎస్సీ, బీబీఏ , ఎంబీఏ అడ్మిషన్ల ప్రక్రియ కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు జాతీయ, అంతర్జా తీయ స్థాయి కంపెనీ లలో పని చేసే అవ కాశం లభిస్తుంది. క్యాంపస్ ఇంటర్వ్యూ లతో పాటు దేశంలోని హాస్పిటాలిటీ ఇం డస్ట్రీలో అనేక అవకాశాలు లభిస్తాయి. జాతీయ స్థాయి విద్యా విధానంతో నిధిమ్ లో ఉన్నత ప్రమాణాలతో కోర్సులు అంది స్తున్నది. అడ్మిషన్, ఇతర వివరాలకు హైద రాబాద్‌లో వున్న నిధమ్ 9553700034 లేదా 9553700035 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## ఐసెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 62వ ర్యాంకు సాధించడం అభినందనీయం



వరుసాయి 2లో

# సూర్యాపేటలో కారు ఖాళీ?

హస్తం గూటికి చేరనున్న కీలక నేతలు

ఆర్డీఆర్‌తో ఇప్పటికే సంప్రదింపులు

మూహుర్తం కోసం వేచిచూస్తున్న నాయకులు



ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:

సూర్యాపేట నియోజకవర్గంలో కారు పార్టీకి గడ్డుకాలం మొదలైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తిరుగులేని నేతగా దశాబ్దకాలం రాజకీయాల్లో చక్రం తిప్పిన మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డికి స్వంత పార్టీ నేతలు చేయి ఇస్తున్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో లేకపోవడంతో ఆ పార్టీకి చెందిన కీలక నేతలు హస్తం గూటికి చేరేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తమ రాజకీయ భవిష్యత్ కోసం అధికార పార్టీవైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డితో సూర్యాపేట మండల పరిధిలోని కీలక నేతలు సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. అతను ఎప్పుడు సిగ్నల్ ఇస్తే అప్పుడు మంచి మూహుర్తం పెట్టుకొని తమ అనుచరులతో భారీగా చేరేందుకు రడీ అవుతున్నారు.

మెయిన్‌లో..

## మండల విద్యాశాఖ అధికారులను భర్తీ చేయాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** జిల్లాలోని అన్ని మండలాల విద్య అధికారులను నియమించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడెడ్, ప్రవేట్ పాఠశాలలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 20 శాతం అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వం పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు కూడా గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలో తప్పకుండా చదివేటట్లు ప్రభుత్వం జీవో విడుదల చేయాలని కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** మండలంలోని కూరెళ్ల గ్రామానికి చెందిన కూరెళ్ళ నరసయ్య మృతి చెందగా వారి కుటుంబాని టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ పరామర్శించి, వారి కుటుంబానికి రూ.5000 హార్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి, గడ్డం అశోక్, కొత్తోజు యశ్వంత్, మోత యాదిరెడ్డి, భాషబోయిన యాదమల్లయ్య, ఉప్పల నరసయ్య, కూరెళ్ళ రమేష్, హనుమంతుల రమేష్, ఉప్పల యాదయ్య, ఉప్పల నవీన్, తుమ్మలగూడెం సాయికిరణ్, కూరెల్ల మణికుమార్, కాకలగడ్డ సత్తయ్య, నార్కెట్పల్లి ఐలయ్య, కమ్మాలపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షులు ముప్పారపు నరేందర్, సభ్యులు డిఎస్‌వి శర్మలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం సమీపంలో మొక్కలు నాటారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి ప్రాణవాయువు పొందాలన్నారు. మొక్కలతోనే వాతావరణ సమతూల్యతతో పాటు వాతావరణం చల్లబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కక్కిరేణి శ్రీనివాస్, పగిళ్ళ గన్నారెడ్డి, నూకా రవి, నాగేశ్వర్ రావు, వెంకటేశ్వర్లు, సాయికృష్ణ, నాగరాజు, శ్రీనివాస్, సంపత్, సువర్ణలక్ష్మి, హేమమాలిని, రజిని, రేణుక, పాల్గొన్నారు.

## 21వరకు 15విడత సామాజిక తనిఖీ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి 15వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం ఈనెల 21 వరకు నిర్వహించబడుతుందని ఎండిఓ ఆర్ భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 202324 ఆర్థిక సంవత్సరానికి జరిగిన ఉపాధి హామీ పథకానికి వెచ్చించిన రూ.2.64 కోట్ల పనుల పరిశీలన ఆయా గ్రామాలలో గ్రామసభల ద్వారా పబ్లిక్ హియరింగ్ సామాజిక తనిఖీ బృందంచే నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. చివరగా ఈనెల 22న మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా వేదిక ద్వారా పబ్లిక్ హియరింగ్ నిర్వహించబడునని ఆయన తెలిపారు. సంబంధిత ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది తప్పకుండా హాజరు కావాలని కోరారు.

# దళిత వర్గాలను చైతన్యపర్చుటానికి శిక్షణా తరగతులు



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** దళిత వార్గలను చైతన్యపర్చుటకు ఈనెల 18,19,20 తేదిల్లో శిక్షణా శిభిరాలను యాదగిరిగుట్టలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు తెలిపారు. ఆదివారం యాదగిరిగుట్టలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం దళితులకు కల్పిస్తున్న హక్కులను పూర్తిగా అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని అన్నారు. దళితులను చైతన్య పర్చేకుందు ఈ శిక్షణా శిభిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా శిభిరాన్ని ప్రారంభించడానికి ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, సిపిఐ జిల్లా కమిటి సభ్యులు బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ఆరే పుష్ప పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడలో రాణించి కోదాడకు వన్నె తేవాలి



టిపిసిసి ప్రతినిధి సిహెచ్ లక్ష్మీ నారాయణరెడ్డి

**ప్రజాపక్షం/కోదాడ :** వాలీబాల్ క్రీడలో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో కోదాడ క్రీడాకారులు రాణించి పట్టణానికి వన్నె తేవాలని టిపిసిసి ప్రతినిధి సిహెచ్ లక్ష్మీ నారాయణరెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వాలీబాల్ సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సమ్మర్ క్యాంపుల ద్వారా క్రీడాకారుల్లో క్రీడా నైపుణ్యాలు పెంపొందుతాయన్నారు. యువత పెడదోవ పట్టకుండా సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేసి ఉచితంగా వాలీబాల్ క్రీడపై శిక్షణ ఇచ్చిన కోచ్ జూలూరి వీరభద్రం అభినందనీయులన్నారు.క్రీడల నిర్వహణకు తనవంతు సహకారం అందిస్తాన్నారు.ఎంఈవో సలీం షరీఫ్ మాట్లాడుతూ క్రీడలతో శారీరక,మానసిక వికాసం పెంపొందుతుందన్నారు. క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహం అన్ని వేళలగా ఉంటుందన్నారు.సమ్మర్ క్యాంపు నిర్వాహకులు కోచ్ వీరభద్రం మాట్లాడుతూ సుమారు 45 రోజుల పాటు వాలీబాల్ ఉచిత సమ్మర్‌క్యాంపు నిర్వహించామని క్యాంపుకు సహకరించిన దాతలను ఆయన అభినందించారు.దాతల సహకారంతో క్యాంపు విజయవంతంగా ముగిసిందన్నారు. కార్యక్రమంలో దాతలు సూర్యనారాయణ, ఆదం, విష్ణు, అశోక్, మంద వెంకటేశ్వర్లు, పీఈటీలు కొండలు,గుండపల్లి రవి,గంధం రంగారావు, కౌన్సిలర్ ఫాతిమా,ఖాజా,నాయకులు చింతల పాటి చంద్రశేఖర్, వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఐసెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 62వ ర్యాంకు సాధించడం అభినందనీయం

విద్యాసంస్థల చైర్‌పర్సన్ వసంత



**ప్రజాపక్షం/కోదాడ:** ఎంబీఏ,ఎంసీఏ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించిన ఐసెట్ ఎంట్రన్స్ ఫలితాల్లో పట్టణంలోని త్రివేణి డిగ్రీ కళాశాలకు చెందిన బీకాం ఫైనలియర్ విద్యార్థిని వీరంరెడ్డి సాయిచందన 62వ ర్యాంకు సాధించడం అభినందనీయమని త్రివేణి విద్యాసంస్థల చైర్‌పర్సన్ బాణాల వసంతవెంకటరెడ్డి అన్నారు. ఆదివారం కళాశాలలో ప్రభుత్వం ప్రకటించిన ఐసెట్ ఫలితాల్లో విద్యార్థిని చందనను అభినందించి మాట్లాడారు. గతంలో కూడా కళాశాల నుండి పీజీ, బీఈడితో పాటు ఇతర కోర్సుల్లో ఉద్యోగాల ఎంపికలో అనేక మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి ఉన్నత లక్ష్యాలకు ఎదిగారన్నారు. చందనను ఆదర్శంగా తీసుకుని మిగతా విద్యార్థులు పోటీ పరీక్షలలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. చందనకు ఉన్నత విద్యకు కళాశాల పక్షాన పూర్తి సహకారం అందిస్తామన్నారు. తివేణి డిగ్రీ కళాశాలలో సాధారణ విద్యతో పాటు పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తునామని ఆమె తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిరికొండ శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపల్ శివశంకర్,అధ్యాపకులు కాశయ్య, పాల్గొన్నారు.

## సిపిఐ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** దళిత కుల పోరాట సమితి రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో 18, 19 తేదీలలో జరిగే శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. ఆదివారం ఆలేరు మండలం సిపిఐ పార్టీ కార్యాలయంలో కరపత్రాన్ని విడుదల చేసి సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య, లక్ష్మి, మల్లేష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీశైలం కుమారుడు చింతల శ్రవణ్ (21) ఆదివారం ప్రమాదవశాత్తు విజయవాడ హైవే పెద్ద అంబర్ పెట్ వద్ద డివైడర్ ఢీకొనగా అత్యవసర చికిత్స నిమిత్తం వనస్థలిపురం ఓహాస్పిటల్ తరలిస్తుండగా మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని మాజీ సర్పంచ్ బండి కృష్ణ పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయము అందచేశారు. గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరణ



**ప్రజాపక్షం/కోదాడ :** సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన తేజస్ నందలాల్ పవార్‌ను ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో కోదాడ ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. విధుల నుండి విడుదల అవుతున్న పూర్వపు కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌కు పుష్పగుచ్చాలు అందజేసి వీడ్కోలు పలికారు.కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో సబ్‌స్టేషన్ ఆపరేటర్ మృతి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ ప్రమాదంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఆపరేటర్ మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలోని కల్లూరు గ్రామంలో



చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం తాళ్లమల్కాపురం గ్రామానికి చెందిన మండవ నాగేశ్వర రావు(40) అదే మం డలంలోని గడ్డిపల్లి సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తూ నేరేడుచర్లలోనివసిస్తున్నారు.మండలంలోని కల్లూరు గ్రామం పరిధిలో గల వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదం జరగడంతో నాగేశ్వర రావు అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య సుశీల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పేకాట రాయుళ్ల పట్టివేత

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** నార్కట్‌పల్లి గ్రామ శివారులోని ఒక ఇంట్లో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నార్కట్‌పల్లి ఎస్ఐకి నమ్మదగిన సమాచారం రావడంతో తన సిబ్బందితో కలిసి అట్టి ఇంటిపై రైడ్ చేయగా పేకాట ఆడుతూ 8మంది వ్యక్తులు పట్టుబడ్డారని తెలిపారు. వారి నుండి నాలుగు బైకులు, ఒక కారు,9సెల్ ఫోన్స్ , ఒక లక్ష నలుబై ఐదు వేల మూడు వందల రూపాయలు నగదును స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు.

# అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా గెలిపించాలని ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ది పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నూతన పాలక మండలి ఎన్నికల్లో భాగంగా ఈ నెల 21న జరిగే ఎన్నికల్లో తమ ప్యానెల్ అభ్యర్థులను చైర్మన్ గా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థి తడక రమేష్ ఆదివారం ఖాతాదారుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తమ పానెల్ అభ్యర్థులను గెలిపిస్తే బ్యాంకు అభివృద్ధికి కృషి చేయడమే కాక బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు,రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని బ్రాంచీలు నెలకొల్పి షెడ్యూల్ బ్యాంకుగా మార్చి లాభాల బాటన పయనించే విధంగా తమ ప్యానల్ అభ్యర్థులు పని చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు ఏలే హరిశంకర్, కొంగరి వెంకటేశం, కొండమడుగు ఎల్ల స్వామి, రాపోలు వేణు, విడెం జయ ప్రకాష్,మహిళ అభ్యర్థి తదితరులు ఉన్నారు.

## ఉన్మాదిని కఠినంగా శిక్షించాలి

ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు గడ్డం నవీన్

**ప్రజాపక్షం/చండూరు :** ఆరేళ్ల చిన్నారి సహస్రపై అత్యాచారం చేసి హత్య చేసిన ఉన్మాదిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఏఐవైఎఫ్ చండూరు మండల అధ్యక్షుడు గడ్డం నవీన్ అన్నారు. చిన్నారి సహస్ర కుటుంబానికి 25లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు జరుగడం దురదృష్టకరమన్నారు.

## రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

* మండల యువజక కాంగ్రెస్ నాయకులు పంతంగి గిరి



**ప్రజాపక్షం/చండూరు :** మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజ గోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని చండూరు మండల యువజక కాంగ్రెస్ నాయకులు పంతంగి గిరిగౌడ్ అన్నారు. ఆదివారం ఆ యన చండూరులో మాట్లా డుతూ ఎం ఎల్ఏ రాజగోపాల్‌రెడ్డి ఒక విజన్ ఉన్న నాయకుడన్నారు. మంత్రి పదవి ఇస్తే తెలంగాణ అభివృద్ధి లో భాగస్వామ్యమై అభివృద్దే ద్యేయంగా పని చేసే గొప్ప నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అని అన్నారు.

## మృత దేహం లభ్యం



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మండలంలోని చెరువుగట్టు గ్రామ శివారులోని భాగ్యనగర్ గ్రీన్‌సిటీ వెంచర్‌లో గుర్తు తెలియని వ్యక్తి సుమారు 45 నుండి 50 సంవత్సరాల వ యసు గల మృతదేహం కనిపించిన ఘటన చోటు చేసుకుంది. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. చూడడానికి బిచ్చగాడిగా, కనపడుతూ గత నాలుగు ఐదు రోజుల క్రి తం చనిపోయి శవం కుళ్లి పోయి ఉన్నట్లు గా ఉందని చెరువుగట్టు గ్రామస్తుల ద్వా రా, చెరువుగట్టు పంచాయతీ కార్యదర్శి కిరణ్ కి సమాచారం తో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించినట్లు తెలిపారు. గ్రామ కార్యదర్శి ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నార్కట్ పల్లి ఎస్ఐ ఎన్.అంతి రెడ్డి తెలిపారు.

## కల్తీవిత్తనాలు అమ్ముతున్నవారిపై చర్యలు తీసుకోవాలి

నాంపల్లి చంద్రమౌళి




**ప్రజాపక్షం/నాంపల్లి :** రైతులకు కల్తీ విత్తనాలు అమ్మే వ్యాపారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి తెలిపారు. ఆదివారం మం డల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ విత్తన ఉత్పత్తి రాష్ట్రంగా పేరొందని తెలంగాణాణ రాష్ట్రంలో ఏటా నాణ్య తలేని విత్తనాలు, ఎరువుల వలన వేల ఎకరాల్లో రైతులు తమ పంటలను నష్టపో తున్నారని, ప్రతి ఏటా సిజన్ మొదలు కాగానే కొంత మంది వ్యాపారులు తమ స్వాలాభం కోసం రైతులకు నకిలీ విత్తనాలు అంటగట్టి సొమ్ము చేసుకుంటు న్నారని తక్షణమే అట్టి వ్యాపారులను గుర్తించి వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోని వారి లైసెన్స్‌లను రద్దు చేయాలని కోరారు.రైతులకు ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సరఫరా చేసి వాటిని ఎంఆర్‌పి ధ్రరలకే విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరను కల్పించి ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటి సభ్యులు కొమ్ము లక్ష్మ య్య, వాసిపాక ముత్తిలింగం, ముఖేష్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## మక్కెన అనుమాయమ్మకు నివాళులు

**ప్రజాపక్షం/మునుగోడు :** మునుగోడు మండలం కొంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయ కులు మక్కెన అప్పారావు తల్లి మక్కెన అనుమాయమ్మ ఆదివారం మృతి చెందారు. విష యం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం హనుమాయమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి లాలు, సురిగి చలపతి తదితరులు ఉన్నారు.



## విద్యార్ధులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల, బ్రహ్మణపల్లి గ్రామాలలో కిర్తిశేషులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బత్తిని బిక్షపతి గౌడ్ స్మారకార్థం డా. బత్తిని గంగాదర్‌గౌడ్ హారతి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులుగా బిక్షపతిగౌడ్ పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని ఆయన స్ఫూర్తితో ముందుకూడా అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ గ్రేటర్ అధ్యక్షులు గూడ రాజబోసుగౌడ్, మాజీ ఉప సర్పంచ్ రవిగౌడ్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ ఆటో మొబైల్ షాపును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/దేవరకొండ :** పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ ఆటో మొబైల్ షాపును ఆదివారం బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఏ రమా వత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. యువత చేతులతో దేశ భవిష్యత్తు ఉందని ఆయన అన్నారు. ఆయన వెంట బిఆర్‌ఎస్ దేవరకొండ, డిండి మండల అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, నాయకులు ప్రశాంత్‌రావు, రఘువాచారి, యాదగిరిరావు, సూరి, సైదులు, అబ్దుల్లా, షాపు యజమాని కాలం జాన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## సిపియుఎస్ఐ సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** ఆత్మకూర్ (ఎస్) మండలంలోని ముక్కుడుదేవులపల్లిలో17న నిర్వహించే సిపియుఎస్ఐ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దైదా వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. దేశంలో ప్రధానంగా కులవర్గం ఉండడంతో విప్లవాలు విజయవంతం కావడం లేదన్నారు. మారోజు వీరన్న చెప్పినట్లుగా అంబేద్కర్, పూలే ఆశయాలకు అనుగుణంగా పోరాటం చేస్తేనే దేశంలో విప్లవాలు విజయం సాధిస్తాయన్నారు. వేంపేట, కారంచెడు, చండూ రు సంఘటనలకు చలించిపోయిన వీరన్న ఆనాడు జనశక్తిలో విభేదించి సిపియుఎస్ఐ, డిబిఎస్‌వి పార్టీ స్థాపించారని గుర్తు చేశారు. సిపియుఎస్ఐ, డిబిఎస్‌వి పార్టీతోనే దళిత బహుజనులకు రాజ్యాధికారం వస్తుందన్నారు. ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## 18న సీతారామ శివాలయం దుర్గభవాని దేవాలయ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/సూర్యాపేట (పెన్‌పహడ్):** మండల పరిధిలోని దూపాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి, శివాలయం, దుర్గభవాని దేవాలయం మొదటి వార్షికోత్సవం 18న నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణకర్త బిట్టు నాగేశ్వర్‌రావు ఆదివారం తెలిపారు.వార్షికోత్సవం సందర్భంగా ఆలయలో తోరణాల అలంకరణ, అగ్నిహోమం, విఘ్నేశ్వర పూ జ, జల బిందలచేఅభిషేకం, దేవతమూర్తులకు నూతనపట్టుపస్త్రాల అలంకరణ చేయనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని వార్షికోత్సవ పూజలను విజయవంతం చేయాలని కోరారు.

## బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో కోటగిరి వాసవి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఆదివారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లల మరి శంకరయ్య, అచ్చిని బిక్షపతి, యాదగిరి, కోటగిరి చందు, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు బూట్ల పంపిణీ



**ప్రజాపక్షం/మునుగోడు :** మండలంలో కొరటికల్ గ్రామానికి చెందిన మాదిరెడ్డి వినోదమ్మ తిరుమల్ రెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు మాదిరెడ్డి రమేష్ రెడ్డి ఆదివారం అంబేద్కర్ డప్పు కళా బృందానికి బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తల్లిదండ్రుల పేరు మీద మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# వైభవంగా రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం

* అమ్మవారి కల్యాణానికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కోమటిరెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ(కనగల్):** రాష్ట్ర ప్రజలు, నల్లగొండ జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండేలా నల్లగొండ జిల్లా ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీర్వదించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం నల్లగొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవానికి ఆయన సతీమణి సబితతో కలిసి శ్రీ జమదగ్ని సమేత రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రలు సమర్పించారు. అంతేకాక ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,ఉత్సవ కమిటీ సభ్యులు మంత్రి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు కనగల్ మండలం దరవేశి పురం రేణుక ఎల్లమ్మ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు కళ్యాణం నిర్వహించగా మంత్రి దంపతులు హాజరై కల్యాణం జరిపించారు.కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులందరికీ మంత్రి ఉచిత అన్నదానం జరిపించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ప్రజలు, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, మంచి వర్షాలు కురిసి ప్రజలు పాడి, పంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాను అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రంలోనే ముందు స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఈవో జల్లపల్లి జయ రామయ్య, ఉత్సవ కమిటీ చైర్మన్ నగేష్, ప్రధాన అర్చకులు నాగోజు మల్లాచారి, చిలకమర్రి శ్రవణ్ కుమార్ చారి,దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్ర కుమార్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి తదితరులు హాజరయ్యారు.





# ముఖ్యమంత్రి నిర్ణయం పట్ల గ్రామీణ వైద్యుల హర్షం



**ప్రజాపక్షం/గుండాల :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రామీణ వైద్యులకు గుర్తింపు కార్డులు, ట్రైనింగ్ ప్రభుత్వం ద్వారానే ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం పట్ల గుండాల మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు పొడిశెట్టి వెంకన్న, ప్రధాన కార్యదర్శి మారోజు సోమలింగాచారిలు హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు సహకరించిన ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈసి మెంబర్ యాదగిరి, మాజీ సర్పంచ్ దారా సైదులు, గ్రామీణ వైద్యులు రమేష్, కొండల్‌రావు, మధు, ఆనంద్, ధన్‌రాజ్, నర్సింగ్‌రావు, శ్యామ్, శ్రీపతి కృష్ణ, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎంఎల్‌ఏ బాలునాయక్



**ప్రజాపక్షం/దేవరకొండ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన దేవరకొండ పట్టణ, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆయనతో పాటు సిఎంను కలిసిన వారిలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

# వర్షాలు కురువాలని పూజలు

**ప్రజాపక్షం/మునుగోడుః** మండలంలోని కిష్టాపురం గ్రామంలో వర్షాలు కుర వాలని ఆదివారం ఆ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామ దేవతల మీద నీళ్లు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక పాల్గొని సంఖ్యలో పాల్గొని గ్రా మంలో వర్షాలు పడి పాడి పం టలు,సిరి సంపదలతో గ్రామం విరజిల్లాలని ప్రార్థిం చారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు జాజుల అంజయ్య, నందిపాటి రాధా రమేష్,సురిగి నర సింహ గౌడ్, ఆకుల అనిల్,బోయ సురేష్,మునుకుంట్ల పరమేష్,నందిపాటి వెంకన్న, పోగుల సుధాకర్ రెడ్డి,నిరుడు శేఖర్, జాజుల నరేష్ గౌడ్, నందిపాటి లింగస్వామి,పాల్గొన్నారు.



# వినియోగదారుల సంఘాల బలోపేతానికి కృషి

## తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య సమావేశం

**ప్రజాపక్షం/నందికొండ :** తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నందికొండ మున్సిపాలిటీ స్థానిక హిల్ కాలనీ యూత్ హాస్టల్‌లో ఆదివారం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి క్యాట్కో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వేముల గౌరీ శంకర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు శంకర్ లాల్ చౌరాసియా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా రాష్ట్రంలో రైతు వినియోగదారుల సంఘాలు,మహిళా వినియోగదారుల సంఘాలు, వృద్ధులు వికలాంగుల వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేసి వాళ్లలో చైతన్యం తీసుకువచ్చి గ్రామస్థాయిలో వినియోగదారుల సంఘాల బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర కమిటీ తీర్మానించడం జరిగింది. ఆగష్టు 10,11న రాష్ట్రస్థాయి దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలనే ధ్యేయంతో క్యాట్కో రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులకు, కార్యదర్శులకు బాధ్యతలను అప్పగించారు. ప్రతీ ఒక్క వినియోగదారుల సంఘం నూతన వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. ఆగస్టు 10,11 తేదీలలో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో క్యాట్కో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సంపత్ కుమార్, రాష్ట్ర నాయకులు అన్నెబోయిన మట్టయ్య, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, ఎస్. రమేష్ బాబు, సిహెచ్. గురవయ్య, పి. సోమయ్య, షేక్ సైదా, కదారి వెంకటేష్, ఎండి. ముస్తఫా,ఎండి. నజీర్‌పాష, కట్టమనోహర్ పాల్గొన్నారు.




# నూతన కలెక్టర్‌ను కలిసిన మైనార్టీ ఉద్యోగుల సంఘం



**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిని మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉద్యోగులు, కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు షేక్ చాంద్ పాషా, జిల్లా అధ్యక్షులు యం.ఎ.గపూర్,ప్రధాన కార్యదర్శి ఎండి షాహిన్ తయ్యాబ్,సహాయ కార్యదర్శి వహీద్ ,ఉపాధ్యక్షులు యం.డి.హబిబ్ మహ్మద్,సభ్యులు హూస్సామేద్దీన్ ,బియాబాని పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ డాన్ టు డస్క్ సేవా కార్యక్రమాలు

**ప్రజాపక్షం/భువనగిరి :** వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి డాన్ టు డస్క్ ప్రోగ్రాం భాగంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్ చౌరస్తా వద్ద జైని మల్లయ్య భార్య సునంద జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సహకారంతో బస్ షెల్టర్ ఏర్పాటు చేశారు. అయ్యప్ప దేవస్థానం గోశాలకు వాటర్ ట్యాంకు, భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ నందు వాటర్ ట్యాంకు, బాగాయత్ స్కూలు పేద విద్యా ర్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాసివియన్ గోల్డెన్ కేసీజీఫ్ గంపశ్రీనివాస్, వాసివియన్ సిల్వర్ కేసీజీఫ్ ఓరుగంటి పరమేష్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, రీజినల్ చైర్మన్ మంచాల ప్రభాకర్, ఆర్ఇసి బల్లి సోమశేఖర్, ఆర్‌సి పాలకుర్తి వేణుమాధవ్, క్లబ్ అధ్యక్షులు జీడిగం లక్ష్మ య్య, సెక్రెటరీ సుగ్గుల చంద్రశేఖర్, ట్రెజరర్ సోమబనారస్, మిత్తింటి భాస్కర్, పద్మాల ప్రభాకర్, మాజీ అధ్యక్షులు తాటిపల్లి రవీందర్, జాయింట్ సెక్రెటరీ కొడితాల కరుణాసాగర్, దేవా, రఘు, బాలేష్, హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసులు మోహన్ రెడ్డి, ఎస్.కె ఉస్మాన్ పాల్గొన్నారు.

